
తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 21-03-2024 | పేజీల్-12

# పాలిసెట్ మే24కు వాయిదా

హైదరాబాద్,మార్చి20: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ను వాయిదా వేస్తున్నట్లు సాంకేతిక విద్యాశాఖ పేర్కొంది. షెడ్యూల్ ప్రకారం మే 17న పాలీసెట్ నిర్వహించాల్సి ఉన్నది. ఎంట్రెన్స్ టెస్ట్‌ను మే 24వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ, శిక్షణ మండలి కార్యదర్శి ఏ పుల్లయ్య తెలిపారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏడు దశల్లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. తెలంగాణలో నాలుగో విడుతలో ఎన్నికలు జరుగనున్నాయి. నాలుగో విడుతలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా.. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనున్నది. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చింది.



# లిక్కర్ స్కామ్‌లో బోయినపల్లి అభిషేక్‌కు ఊరట

## మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కోర్టు

న్యూఢిల్లీ,మార్చి20: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా ఉన్న బోయినపల్లి అభిషేక్ రావుకు స్వల్ప ఊరట లభించింది. సుప్రీం కోర్టు బుధవారం అభిషేక్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అభిషేక్ భార్య అనారోగ్యంతో ఉందన్న కారణంగా ఐదు వారాల బెయిల్‌ను మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చింది. అభిషేక్‌ను హైదరాబాద్‌కు వెళ్లేందుకు

మిగతా 2లో..

# ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాల్సిందే

## లేకుంటే చర్యలు తప్పవన్న కోమటిరెడ్డి



నల్లగొండ,మార్చి20: ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకుంటే చర్యలు తప్పవని రైస్ మిల్లర్లను హెచ్చరించారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. రైతులకు అన్యాయం చేస్తే మిల్లులను సీజ్ చేస్తామన్నారు. పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో కోమటిరెడ్డిని కలిశారు రైతులు. ధాన్యానికి గిట్టుబాటు రేటు రావడం లేదని తెలిపారు. దీంతో మిల్లర్లతో ఫోన్ లో మాట్లాడిన మంత్రి... క్వింటాకు మూడు వేలు రేటు ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైతే ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు.గత ప్రభుత్వం జగన్ దగ్గర మోకరిల్లి కృష్ణా,గోదావరి నీళ్లను ఆంధ్రాకు తరలించిందన్నారు కోమటిరెడ్డి. దక్షిణ తెలంగాణను కేసీఆర్ నాశనం చేశారని విమర్శించారు.

# ఈటలకు, బండి సంజయ్‌కి పడదు..!

## కాంగ్రెస్, బీజేపీ మధ్యనే ఫైట్

## మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,మార్చి20: ఈటలకు.. బండి సంజయ్ కి పడదని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఔట్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ మధ్యనే ఫైట్ అన్నారు. అధ్యక్ష పదవి నుండి ఎందుకు తొలగించిందో ..? బండి సంజయ్ చెప్పాలన్నారు. బండి సంజయ్ పై అవినీతి ఆరోపణలు.. కరీంనగర్ నుండి ఇప్పటి వరకు ఎవరికి అలాంటి పేరు రాలేదన్నారు. ఈటలకు.. బండి సంజయ్ కి పడదన్నారు. ముందు కరీంనగర్ ప్రజలకు ఏం చేశావో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కి గంగుల కమలాకర్ కి ఎంత సన్నిహిత్యమో అందరికి తెలుసన్నారు. వర్షాలు పడాల్సింది సెప్టెంబర్ లో అప్పుడు అధికారంలో ఉంది బీఆర్ఎస్ అన్నారు. మేము అధికారం లోకి వచ్చింది డిసెంబర్ లో అది వర్షాకాలం కాదన్నారు. అయినా దానికి బాద్యులు వాళ్ళని మేము అనట్లేదన్నారు.

మిగతా 2లో..



# మరో రెండురోజులు చల్లటి వాతావరణం

## చిరుజల్లులతో చల్లబడ్డ తెలుగు రాష్ట్రాలు

హైదరాబాద్,మార్చి20: మండుతున్న ఎండలకు జనం అల్లాడుతున్న తరుణంలో చల్లగాలులు, చిరుజల్లులు తెలుగు రాష్ట్రాల ప్రజలను పులకరించేలా చేశాయి. ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పులకు ప్రజలు ఎండ నుంచి ఉపశమనం పొందారు. మూడురోజులుగా వాతావరణం మొత్తం చల్లబడగా...మరోరెండురోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ తెలిపింది. జార్ఖండ్ నుంచి కోస్తా ఒడిస్సా మీదుగా కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో బుధ, గురువారాల్లో ఉత్తర కోస్తాంధ్రలో కొన్నిచోట్ల,

మిగతా 2లో..

# లిక్కర్ స్కామ్‌లో బోయినపల్లి అభిషేక్‌కు ఊరట

మొదటిపేజీ తరువాయి..

అనుమతించిన సుప్రీం కోర్టు.. పాస్‌పోర్టును సరెండర్ చేయాలని.. ఆయన ఫోన్ నెంబర్ ఈడీ అధికారులకు ఇవ్వాలని, అలాగే ఆయన భార్యకు హైదరాబాద్‌లోనే చికిత్స అందించాలని షరతులు విధించింది. అలాగే మిగిలిన బెయిల్ నిబంధనలను ట్రయల్ కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంటుందని తెలిపింది. ఈ సందర్భంగా.. ట్రయల్ కోర్టు విచారణపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈడీ కేసుల్లో ట్రయల్స్ జాప్యంపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ట్రయల్స్ జాప్యం జరిగితే నిందితులు నెలల తరబడి జైల్లోనే ఉండాల్సి వస్తుంది కదా? అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేసింది. లిక్కర్ స్కామ్‌లో 2022 అక్టోబర్‌లో అభిషేక్‌ను సీబీఐ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# ఈటలలకు, బండి సంజయ్‌కి పడదు..!

మొదటిపేజీ తరువాయి..

పంట నష్టం గురుంచి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆస్కార్ అవార్డు పొందాలంటే ఎంత తాపత్రయం పడుతారో.. నటనలో బండి సంజయ్ అంత తాపత్రయం పడుతున్నారని వ్యంగాస్త్రం వేశారు. కారణం లేకుండా నా మీద ఆభాండం వేసాడని మండిపడ్డారు. అందుకే నేను సజీవ దహనం కి సిద్ధం అన్నాను అని తెలిపారు. నిరూపించలేక పోయారు కాబట్టే సైలెంట్ గా ఉన్నారని మండిపడ్డారు. బండి సంజయ్ అవినీతి పరుడు కాదని కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ, ప్రభుత్వానికి మధ్య గ్యాప్ గురించి పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ చూసుకుంటారని తెలిపారు. నా వాయిస్ రికార్డ్ చేసిన ఎమ్మార్వో మీద చీఫ్ సెక్రెటరికి ఫిర్యాదు చేశానని, చీఫ్ సెక్రటరీ చర్యలు తీసుకుంటారని తెలిపారు. హైదరాబాద్ నగర తాగు నీటి అవసరాలకు సింగూర్ నుండి 18 శాతం, గోదావరి నుండి 35 శాతం కృష్ణా నుండి 45 శాతం ,ఉస్మాన్ సాగర్ నుండి 4 శాతం నీటిని వాడుతున్నామని క్లారిటీ ఇచ్చారు. నాగార్జున సాగర్ లో 510 అడుగుల నీళ్లు ఉన్నవి, అవసరమైతే బూస్టర్ పైప్ ల ద్వారా వాటర్ తరలిస్తామన్నారు. ఎల్లం పల్లి నుండి కూడా 3 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తరలిస్తున్నామని తెలిపారు. ప్రకృత్తి కరువు ఎదుర్కోవడానికి ప్రతి పక్షాలు సహకరించాలని, పోయిన సెప్టెంబర్ లో పడాల్సిన వర్షాలు పడలేదని అన్నారు. 2022-23 వెదర్ రిపోర్ట్ ప్రజలకు తెలియజేస్తామన్నారు.

# మరో రెండురోజులు చల్లటి వాతావరణం

మొదటిపేజీ తరువాయి..

దక్షిణ కోస్తాంధ్రలో ఒకట్రెండు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అల్లూరి జిల్లా, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు సైతం కురవనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని..ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కులీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల క్రింద , బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని..సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించింది. జార్ఖండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు ఉన్న ద్రోణి బలహీన పడింది. కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో వాతావరణం చల్లబడి వర్షాలు కురుస్తుంటే...రాయలసీమలో మాత్రం ఎండ దంచికొడుతోంది. మరో రెండురోజులపాటు వేడి, ఉక్కపోత ఎక్కువ అవుతుందని వాతావరణశాఖ తెలిపింది. ల్గ÷దరాబాద్ నగరంలో పలుచోట్ల సోమవారం సాయంత్రం వర్షం కురిసింది. మియాపూర్, చందానగర్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. మార్చికి ముందే ఎండలు ఠారెత్తించగా... ఇప్పుడు ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో నగరవాసులు ఉపశమనం పొందారు. రాగల మూడురోజుల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

# మంత్రి పొన్నం కాల్ రికార్డ్

## సోషల్ మీడియాలో వైరల్

## అధికారిపై చర్యలకు సిఎస్‌కు ఫిర్యాదు

హైదరాబాద్,మార్చి20: మంత్రి పొన్నం ప్రభాకర్ కాల్ రికార్డింగ్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం, చర్యలకు సిఎస్‌ను మంత్రి కోరడం సంచలనంగా మారింది. ఆ ఫోన్ కాల్‌లో మాట్లాడిన హనుమకొండ ఎమ్మార్వో కాల్ రికార్డ్ చేసి స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పంపించారని విస్తృతంగా ప్రచారం జరిగింది. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ.. ఎమ్మార్వో పై తెలంగాణ సీఎస్ శాంతికుమారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన ఫోన్ కాల్ రికార్డింగ్ చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డికి పంపించారని, వెంటనే ఆ అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్‌కు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. కల్యాణలక్ష్మి చెక్కులను హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో పంపిణీ చేయించొద్దని మంతరి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా ఒక్క లబ్దిదారునికి కూడా కల్యాణలక్ష్మి చెక్కు అందిచొద్దన్నారు. గతంలో హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్ ఉంటే.. ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారని అధికారితో చెప్పారు పొన్నం. అయితే తమకు ప్రస్తుతం ఎమ్మెల్సీ లేదని.. పోటీ చేసి ఓడిన వ్యక్తి ఉన్నాడని చెప్పారు. అధికారులే కల్యాణలక్ష్మి చెక్కులు పంచాలని ఆదేశాలు జారీ చేశారు. లేదంటే స్థానిక సర్పంచ్ లేదా ఇతర ప్రతినిధులతో పంపిణీ చేయించాలన్నారు.కౌశిక్ రెడ్డి తమ ఎమ్మెల్యే కాదని, అధికార పార్టీకి చెందిన వ్యక్తి అంతకంటే కాదని అధికారితో చెప్పారు. కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో అధికారులకే పూర్తి స్వేచ్ఛనిస్తున్నామంటూ ఫోన్‌కాల్‌లో చెప్పారు. పొన్నం ప్రభాకర్ ఇలా మాట్లడిన తర్వాత ఆ చెక్కులు ఎమ్మెల్యేల చేతుల మీదుగానే పంపిణీ చేశారు. కానీ ఆడియో మాత్రం లీక్ అయింది. తన ఆడియోను రికార్డు చేసి.. బీఆర్ఎస్ నేతలకు ఇచ్చారని పొన్నం ప్రభాకర్ కు తెలిసింది. దీంతో ఆయన ఫైర్ అవుతున్నారు. తమ ప్రభుత్వంలో మంత్రి అనే భావన లేకుండా.. రికార్డు చేసి.. విపక్ష నేతలకు ఇవ్వడంపై ఆయన తీవ్ర ఆగ్రహం చెందుతున్నారు. సాధారణంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో విపక్ష నేతలకు అవకాశం ఇవ్వరు. ముఖ్యంగా పథకాలన్నీ తమ పార్టీ వారి చేతుల మీదుగానే జరగాలని అనుకుంటారు. గతంలో అదే జరిగింది. అయితే ఆ ఆర్డీవో ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వడంతో వివాదాస్పదమవుతోంది. పార్టీ, ప్రభుత్వానికి మధ్య గ్యాప్ గురించి పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్సీ చూసుకుంటారని పొన్నం ప్రభాకర్ అన్నారు. నా వాయిస్ రికార్డ్ చేసిన అధికారి మీద చీఫ్ సెక్రెటరికి ఫిర్యాదు చేశానని.. చీఫ్ సెక్రటరీ చర్యలు తీసుకుంటారన్నారు. ఆస్కార్ అవార్డు పొందాలంటే ఎంత తాపత్రయం పడుతారో నటనలో బండి సంజయ్ అంత తాపత్రయం పడుతున్నారన్నారు. కారణం లేకుండా నా మీద ఆభాండం వేసాడు ..అందుకే నేను సజీవ దహనం కి సిద్ధం అన్నానన్నారు. నిరూపించలేక పోయారు కాబట్టే సైలెంట్ గా ఉన్నారన్నారు. బండి సంజయ్ అవినీతి పరుడు కాదని కిషన్ రెడ్డి చెప్పాలని సవాల్ చేశారు.

# ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన నగరంగా ఢిల్లీ

న్యూఢిల్లీ,మార్చి20: 2023లో ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన రాజధాని నగరం ఢిల్లీ అని స్విస్‌కు చెందిన ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ గ్రూప్ కనుగొంది. ఢిల్లీ రాజధానిగా ఉన్న భారతదేశం, పొరుగున ఉన్న బంగ్లాదేశ్, పాకిస్తాన్ తర్వాత ప్రపంచంలోని మూడవ అత్యంత కాలుష్య దేశంగా ర్యాంక్ పొందిందని %ఞూూఅతీ% సురక్షితంగా పరిగణిస్తారు. అయితే క్యూబిక్ మీటరుకు 35 మైక్రోగ్రాముల కంటే ఎక్కువ విలువలు ఉన్న గాలి అనారోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. ఢిల్లీ గాలి నాణ్యత.. భారతదేశం మొత్తం గాలి నాణ్యత కంటే అధ్వాన్నంగా ఉంది, క్యూబిక్ మీటరుకు 92.7 మైక్రోగ్రాముల %ూవీ%2.5 రీడింగ్‌ను కలిగి ఉ



తెలిపింది. 2022 నుంచి దేశంలో గాలి నాణ్యత మరింత దిగజారింది. ఇది ఎనిమిదో అత్యంత కలుషితమైన దేశంగా ఉంది. అనేక భారతీయ నగరాల్లో వాయు కాలుష్యం ఒక తీవ్రమైన సమస్య. వేగవంతమైన పారిశ్రామికీకరణతో పాటు పర్యావరణ చట్టాల బలహీనమైన అమలు దేశంలో కాలుష్యాన్ని పెంచడంలో పాత్ర పోషిస్తుందని నిపుణులు అంటున్నారు. భారతదేశం గత కొన్ని దశాబ్దాలుగా చాలా అభివృద్ధిని చూసింది. కానీ పారిశ్రామిక నియంత్రణ సరిగా లేకపోవడం వల్ల ఫ్యాక్టరీలు కాలుష్య-నియంత్రణ చర్యలను పాటించడం లేదు. వేగవంతమైన నిర్మాణం కూడా కాలుష్య స్థాయిలు పెరగడానికి దోహదపడింది. నివేదిక ప్రకారం, భారతదేశ సగటు స్థాయి %ూవీ2.5 --% ఊపిరితిత్తులు మూసుకుపోయే అనేక వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ రేణువుల పదార్థం %--% క్యూబిక్ మీటరుకు 54.4 మైక్రోగ్రాములు. ప్రపంచవ్యాప్తంగా, క్యూబిక్ మీటరుకు %ూవీ%2.5 12 నుంచి 15 మైక్రోగ్రాముల గాలి పీల్చడం ంది. ఢిల్లీ ఏడాది పొడవునా చెడు గాలితో పోరాడుతుంది. అయితే శీతాకాలంలో గాలి ముఖ్యంగా విషపూరితంగా మారుతుంది.సమీప రాష్ట్రాల్లోని రైతులు పంట అవశేషాలను తగలబెట్టడం, పారిశ్రామిక, వాహనాల ఉద్గారాలు, తక్కువ గాలి వేగం, పండుగల సమయంలో పటాకులు పేల్చడం వంటి అనేక కారణాల వల్ల ఇది జరుగుతుంది. గత సంవత్సరం, విషపూరితమైన గాలి కారణంగా ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలను వరుసగా చాలా రోజులు మూసివేసింది. అదే సమయంలో, ఉత్తర భారత నగరం బెగుసెరాయ్, ఈశాన్య నగరం గౌహతి ప్రపంచంలోని రెండు అత్యంత కాలుష్య నగరాలుగా ర్యాంక్ పొందాయి. కేవలం ఏడు దేశాలు మాత్రమే ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) వార్షిక %ూవీ%2.5 మార్గదర్శకానికి అనుగుణంగా ఉన్నాయి, ఇది క్యూబిక్ మీటరుకు వార్షిక సగటు 5 మైక్రోగ్రాములు లేదా అంతకంటే తక్కువ. వీటిలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఐస్లాండ్, ఫిన్లాండ్ ఉన్నాయి.

# హెూలీ వేడుకలకు ముస్తాబవుతున్న అయోధ్య రామాలయం

అయోధ్య,మార్చి20: ఐదువందల ఏళ్ల తర్వాత.. అయోధ్యలో హెూలీ పూర్ణిమ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ వేడుకలు చరిత్రలో నిలిచిపోనున్నాయి. మార్చి 25వ తేదీన జరగబోయే హెూలీ వేడుకలకు అయోధ్య రామాలయం ముస్తాబవుతోంది. ఆ రోజున ఆలయానికి విచ్చేసే భక్తులంతా.. బాలురామునితో కలిసి హెూలీ వేడుకలు జరుపుకోనున్నారు. ఈ పర్వదినం రోజున ఆలయ కమిటీ.. రామ్ లల్లా కు 56 రకాల వంటకాలను నైవేద్యంగా సమర్పించనున్నారు. ఈ నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టనున్నారు. రామమందిరంలో హెూలీ వేడుకలపై ట్రస్ట్ కార్యాలయ ఇన్ చార్జి ప్రకాష్ గుప్తా మీడియాతో మాట్లాడుతూ.. అయోధ్య అంతటా ఆనందోత్సాహం నెలకొందని తెలిపారు. హెూలీ వేడుకల నిర్వహణకు రామమందిర ట్రస్ట్ సన్నాహాలు చేస్తుందన్నారు. హెూలీ వేడుకల నేపథ్యంలో ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. కాగా.. అయోధ్య రామమందిరం నిర్మాణానికి 2020, ఆగస్టు 5న మధ్యాహ్నం 12 గంటల 44 నిమిషాల 40 సెకన్లకు శంకుస్థాపన చేశారు. ఈ ఏడాది జనవరి 22న ప్రధాని నరేంద్రమోదీ ఆలయాన్ని ప్రారంభించి, రామ్ లల్లా విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేశారు. ప్రారంభోత్సవం జరిగిన మరునాటి నుంచీ నేటి వరకూ రామ్ లల్లాను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలి వస్తున్నారు. 2.77 ఎకరాల విస్తీర్ణంలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. 70 ఎకరాల వరకూ విస్తరించి ఉన్న ఆలయంలో 5 మండపాలు, 12 ద్వారాలు ఉన్నాయి. ఇంకా యజ్ఞశాల, అనుస్థాన మండపం, వీర్ మారుతి విశాల్ ప్రతిమ, జన్మభూమి సంగ్రహాలయ, సత్సంగ్ భవన్ సభాగర్, పరిశోధన కోసం అధ్యయన కేంద్రం, ప్రత్యేక శాంతి క్షేత్రం, రాంలీలా సెంటర్/ఓపెన్ థియేటర్, మల్టీఫంక్షనల్ కమ్యూనిటీ సెంటర్, ఎగ్జిబిషన్ సెంటర్, రామంగన్ షో థియేటర్, లైబ్రరీ, వాల్మీకి రీసెర్చ్ సెంటర్, మాతా సీతా రసోయి అన్నక్షేత్ర, దీపస్తంభం వంటి నిర్మాణాలను చేపట్టారు.

## ఏషియన్ గ్రానిటో బ్రాండ్ అంబాసిడర్‌గా రణబీర్ కపూర్




హైదరాబాద్, మార్చి 20 (ప్రజా జ్యోతి) : దేశంలోని ప్రముఖ టైల్స్, ఇంజనీర్డ్ మార్బుల్, క్వార్ట్, బాత్ వేర్ బ్రాండ్లలో ఒకటైన ఏషియన్ గ్రానిటో ఇండియా లిమిటెడ్(ఏజీఎల్) తన బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ ను ఎంపిక చేసినట్లు ఏషియన్ గ్రానిటో ఇండియా లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కమలేష్ పటేల్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ రణబీర్ కపూర్ తో భాగస్వామ్యం ఎక్సలెన్స్, ఇన్నోవేషన్ పట్ల బ్రాండ్ నిబద్ధతను, ఉత్తేజకరమైన భవిష్యత్తుకు హామీ ఇస్తుందన్నారు. త్వరలో టీవీ వాణిజ్య ప్రకటనలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారం వ్యక్తిత్వం, ఆధునిక సున్నితత్వాన్ని ప్రతిబింబించేలా అంకితభావాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఏజీఎల్ లాంటి డైనమిక్ బ్రాండుతో అనుబంధం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఏజీఎల్‌ను ఒక అపారమైన శక్తిగా చూస్తానని రణబీర్ అన్నట్లు తెలిపారు.

## పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవికి ఘనంగా స్వాగతం..!



నందిగామ, మార్చి 20(ప్రజాజ్యోతి): నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవికి శంషాబాద్ విమానాశ్రయంలో షాద్నగర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో పూల బొకెతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువ పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సునీల్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు.. భారీ కేక్ కట్టింగ్



కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) : మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటె ల రాజేందర్ 60వ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుక కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, భారీ కేక్ ను కట్ చేశారు. ఈటల రాజేందర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, మల్కాజిగిరి ఎంపీ గెలుపొంది కేంద్ర మంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈటల రాజేందర్ ని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసి ఈటల రాజేందర్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం నియోజకవర్గం వ్యాప్తంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి

– కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్‌పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) : మహిళా సమైక్య సభ్యుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహిళా సమైక్య సభ్యులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యల గురించి చర్చించారు. అందుకు సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సమస్యలను ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో సమైక్య లీడర్లు షేక్ బీబీ, సౌందర్య, నిర్మలమ్మ, లలిత కుమారి, దేవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలుచుకుంటాం

– వంద రోజుల పాలనకు ప్రజలు నీరాజనం

– రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి




హైదరాబాద్, మార్చి 20 (ప్రజా జ్యోతి) : దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం వీస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం గాంధీ భవన్ లో రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మజ్లిస్ పార్టీ అభ్యర్థిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి శాసన సభకుకు పోటీ చేసిన గౌంటి విక్రమ్ యాదవ్ ఆధ్వర్యంలో మజ్లిస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి చిన్నారెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ న్యాయ్ జోడో యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 ఎంపీ సీట్లు గెలుచుకోవడం ఖాయమని చిన్నారెడ్డి వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకుని పోతోందని తెలిపారు. వంద రోజుల రాష్ట్ర ప్రభుత్వ పాలనకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని పేర్కొన్నారు. రానున్న పదేళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విక్రమ్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎం.శ్రీశైలం యాదవ్, బైకని శ్రీశైలం యాదవ్, గౌంటి రాహుల్ యాదవ్, సాల్మాన్ రాజ్, ప్రేమ్, పద్మారావు, ప్రసాద్, జగన్నాథం, వినయ్ ఉన్నారు.

## కార్యకర్త మరణం పార్టీకి తీరని లోటు

– వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్‌పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) : బాలానగర్ డివిజన్ సీనియర్ కార్యకర్త బక్కారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అనారోగ్య పరిస్థితి విషమించడంతో బుధవారం తుది శ్వాస విడిచారు. ఈ విషయం డివిజన్ నాయకులు ద్వారా తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు బక్కారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం బక్కారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సమయంలోనే ధైర్యంగా ఉండాలని, భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. బక్కారెడ్డి లాంటి కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని అన్నారు.

# సెల్ టవర్ వద్దు

– మున్సిపల్ కమిషనర్ బాలాజీకి ఫిర్యాదు చేసిన అంబేద్కర్ కాలనీవాసులు



కొత్తూరు మార్చి 20 (ప్రజా జ్యోతి) కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్ అంబేద్కర్ కాలనీలో చిన్నారెడ్డి ఇంటిపై సెల్ టవర్‌ను నిర్మించొద్దంటూ అంబేద్కర్ కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ బాలాజీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ..ఇళ్ల సమీపంలో సెల్ టవర్ నిర్మిస్తున్నారని, రేడియేషన్ కారణంగా అనారోగ్యాల పాలవుతామన్నారు. తక్షణం నిర్మాణ పనులను నిలిపివేయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో కర్రోళ్ళ లక్ష్మయ్య,తుప్పర శంకర్,తుప్పర గణేష్,జంగ గళ్ళ రంజిత్,జంగ గళ్ళ అనిల్, విక్రమ్,అశోక్,శ్రీను,రమేష్, చింటూ, కాలనీవాసులు ఉన్నారు.

# కూచిపూడి కళాకారులకు ఘన సన్మానం

- టీసీసీ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్



హైదరాబాద్, మార్చి 20 (ప్రజా జ్యోతి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కూచిపూడి నృత్య కళాకారులు శాహిశ్రీ(కస్తూరిబా డిగ్రీ అండ్ పీజీ కాలేజ్), కందునూరి శ్రేయంసి(నారాయణ జూనియర్ కాలేజ్), కె.వి.యశశ్విని(కేంద్రీయ విద్యాలయ), బుజ్జి పరిణీత(కాన్వెంట్ హై స్కూల్), వంగా హైమావతి(సర్దార్ పటేల్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్)లను తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శాలువా పూలమాల మెమెంటోతో సన్మానించారు. చిత్రంలో ప్రముఖ విద్యావేత్త జక్కుల విజ్ఞతతో పాటు కో-ఆర్డినేటర్లు ఆర్.వైష్ణవి, బి.వైష్ణవి యాదవ్, ఇ.మానస యాదవ్, ప్రణయ గౌడ్, సుచిత్ర, కుమారి ఏ.శశి గౌడ్, సంధ్య ఉన్నారు.

## ఈటెల పుట్టినరోజు సందర్భంగా అయోధ్యలో ప్రత్యేక పూజలు

- చేవెళ్ల మల్కాజిగిరి బిజెపి అభ్యర్థులు కొండ ఈటెల భారీ మెజార్టీ గెలవాలి
- బిజెపి బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ కృష్ణమోహన్



చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర బిజెపి చేరికల కమిటీ చైర్మన్ మల్కాజ్గిరి బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా చేవెళ్ల బిజెపి మండల ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్ ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్య రామ మందిరంలో బలరాముని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరాముని ఆశీస్సులు ఈటెల రాజేందర్ పై ఉండాలని ఆయన నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలో మోడీ హవా కొనసాగుతుందని ప్రజలంతా మోడీ నాయకత్వాని కోరుకుంటున్నారని అన్నారు. భారతీయుల చిరకాల వాంఛ అయోధ్యలో శ్రీరామ మందిరం అని వందల సంవత్సరాల సమస్యను నరేంద్ర మోడీ పరిష్కరించి రామ మందిరం నిర్మించారని అన్నారు. చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ లను అధిక మెజార్టీతో గెలవాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి సర్పంచ్ వెంకటేష్ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

### చేవెళ్ల గడ్డపై మూడోసారి హ్యాట్రిక్‌గా

## బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం: ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి, మార్చ్ 20 (ప్రజాజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,మాజీ ఎమ్మెల్యేలు ప్రకటించారు.రాజేంద్ర నగర్ లోని రంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తో కలిసి జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి,దాయనంద్ గుప్తా,ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి,ప్రకాష్ గౌడ్,కాలే యాదయ్య,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,అంజయ్య యాదవ్,డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి,యువ నేత కార్తీక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా వారంతా ముక్తకంఠంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని వారు పేర్కొన్నారు.త్వరలో పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహుస్తామన్నారు.పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

# యువత స్వయంశక్తితో ఎదగాలి

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మార్చి 20, (ప్రజాజ్యోతి): యువత స్వయం శక్తి తో ఎదగాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం ఆయన గౌతంనగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ నగర్ లో నిర్వాహకులు సురేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న "జాష్ఫర్స్ టీ సెంటర్" ను ప్రారంభించారు. అనంత రం ఆయన మాట్లాడు తూ...ఉద్యోగం రాలేదని కాలయాపన చేయకుండా జీవనోపాధి అవకాశాలు ఎంచుకోవాలన్నారు. ఏదైనా చిన్న చిన్న దుకాణాలు పెట్టుకొని వ్యాపారం చేసుకొని ఆర్థి కంగా మరింత బలోపేతం కావాలన్నారు.ఈ సంద ర్భంగా నిర్వాహకులను మైనంపల్లి అభినందించా రు. ఈ కార్యక్రమంలో ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమా ర్, నిర్వాహకులు సురేష్, ఈశ్వర్, సునందరావు, లక్ష్మి, రేవతి, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, జీవన్ వీ సతీష్ కుమార్, వైనాల ప్రవీణ్, ఫరీద్, రాంచందర్,బి కే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, పంజా శ్రీనివాస్ యాదవ్, ఎస్ ఆర్ ప్రసాద్,సంతోష్ రాం దాస్,వెంకు, సత్య మూర్తి తదితరులు పాల్గొ న్నారు

### 'మోదీ' నాయకత్వంలో బిజెపి

## హ్యాట్రిక్ ప్రభుత్వం ఖాయం: అనిపెద్ది సాయిబాబు



మౌలాలి, మార్చి 20 (ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ నాయక త్వంలో కేంద్రంలో బిజెపి హ్యాట్రిక్ ప్రభుత్వం ఏర్పా టు ఖాయమని బీజేపీ మౌలాలి డివిజన్ అధ్య క్షుడు అనిపెద్ది సాయి బాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ లలో తన మూడు రోజుల పర్యటన విజయవంతం గా ముగించుకుని ఢిల్లీకి తిరిగి వెళుతున్న ప్రధాని నరేంద్ర మోదీని మంగళ వారం ఆయన మర్యాద పూర్వకంగా కలిసి ఘనం గా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అనిపెద్ది సాయిబాబు మాట్లాడు తూ..బిజెపి రాష్ట్ర అధ్య క్షుడు కిషన్ రెడ్డి సహకా రంతో తాను ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఘనంగా వీడ్కోలు పలికి నట్లు చెప్పారు. నరేంద్ర మోదీని కలుసుకోవడం తన అదృష్టంగా భావిస్తు న్నానని తెలిపారు. ఆయనకు వీడ్కోలు పలికే కార్యక్రమంలో తాను పాల్గొనే అవకాశం రావ డం తనకెంతో సంతోషం గా ఉందన్నారు. మోదీ నాయకత్వంలో కేంద్రంలో మళ్ళీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కరోనా విపత్కర పరిస్థితులను సైతం ధైర్యంగా ఎదుర్కొ ని దేశ, విదేశాలకు వ్యాక్సిన్ అందచేసిన ఘనత భారత ప్రభుత్వా నికే దక్కిందంటే మోదీ, ధీటైన నాయకత్వానికి చక్కటి నిదర్శనం మన్నా రు. ఆ సమయంలో ప్రజ లకు అండగా నిలిచి ధైర్యాన్ని నింపి, దేశ సమైక్యతను పెంచిన గొప్ప నాయకుడు మోదీ అని కొనియాడారు. క్లిష్ట మైన అయోధ్య సమస్య ను పరిష్కరించి, హిందు వుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడికి భవ్య మంది రాన్ని నిర్మించిన ఘనత మోదికే దక్కిందన్నారు. మల్కాజిగిరి లోక్ సభ నియోజక వర్గంతో పాటు తెలంగాణాలో అత్యధిక పార్లమెంటు స్థానాల్లో బిజెపి విజయ ఢంకా మోగించడం ఖాయమని సాయిబాబు ధీమా వ్యక్తం చేశారు.

### తమ కుమారుడి 'పెళ్ళి'కి ఎమ్మెల్యే

## రాజశేఖర్ రెడ్డిని ఆహ్వానించిన జోగు కుమార స్వామి



మౌలాలి, మార్చి 20, (ప్రజాజ్యోతి): మౌలాలి డివిజన్ పరిధిలోని ద్వారకామయి నగర్ కు చెందిన జోగు కుమార స్వామి, జోగు పద్మ దంపతుల కనిష్ట పుత్రుడు సంతోష్ కుమార్ వివాహం బైరు లక్ష్మయ్య నిర్మల ప్రథమ పుత్రిక శన్విత (రమ్య)తో ఈ నెల 28వ తేదీన జనగామ జిల్లా, దేవరుప్పల గ్రామంలోని అక్షర ఫంక్షన్ హాల్ లో జరగనుంది.వీరి వివాహానికి హాజరు కావాలని కోరుతూ కురుమ సోదరులు బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని తన కార్యాలయం లో కలిసి పెళ్లి పత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో జోగు కుమార స్వామి కురుమ, జోగు వెంకటేష్ కురుమ, జోగు శ్రీనివాస్ కురుమ తదితరులు పాల్గొన్నారు

## 'ఈటల రాజేందర్' జన్మదినోత్సవం సందర్భంగా పేదలకు అన్నదానం




**మల్కాజిగిరి,మార్చి 20,(ప్రజాజ్యోతి):** బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యు డు, మల్కాజిగిరి పార్ల మెంట్ బిజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మ దిన వేడుకలు బుధవారం బీజేపీ నాయకులు ఘనం గా నిర్వహించారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజే ఆర్ నగర్ లో బిజేపి జిల్లా నాయ కుడు చింతల మాణిక్యా రెడ్డి ఆధ్వర్యంలో పేదల కు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హ్యాపీ బర్త్ డే రాజేం దర్ అన్న అంటూ హార్ధిక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమానికి హజరైన బిజేపి జిల్లా కో–కోశాధికారి జీడి. బాలచందర్ గౌడ్ తో కలిసి నిర్వాహకుడు చింతల మాణిక్యా రెడ్డి మాట్లాడుతూ...ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరా టం చేసిన ఉద్యమ నేత ఈటెల రాజేందర్ అని కొనియాడారు. పలు మార్లు ఎమ్మెల్యే గా, మంత్రి గా పని చేసిన రాజేందర్ అన్న, ప్రజలకు సేవ చేసేందుకు మల్కాజి గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలవ డం తమకెంతో సంతోషం గా ఉందన్నారు. ఆయన భారీ మెజారిటీతో విజ యం సాధించి, భవిష్య త్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని తామందరం ఆకాంక్షిస్తు న్నామన్నారు. ఈ వేడు కలో బీజేపీ జిల్లా నాయ కులు మ సురేందర్ రెడ్డి, ఆనంద్ బాగ్ డివిజన్ నాయకులు శ్రీ హర్ష, శ్రీని వాస్ ముదిరాజ్, గీత, ఎస్సీమోర్చా మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎంఏ

## ఫయూమ్‌కు శుభాకాంక్షలు తెలిపిన నయూమ్ ఖాన్

**మల్కాజిగిరి, మార్చి 20,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నూతనంగా నియమితులైన ఎంఏ ఫయూమ్‌ను బుధవారం ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఉప్పరిగూడ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత ఎంజీకె నయూమ్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన, ఫయూమ్ కు పూలబొకే, శాలువతో ఘనంగా సన్మానించి, హార్ధిక శు భాకాంక్షలు తెలిపారు.



## అట్టహాసంగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినోత్సవం

### – ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పేదలకు అన్నదానం





**మౌలాలి, మార్చి 20, (ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి, బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ బిజేపి అభ్యర్థి ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకను బుధవారం బిజేపి నాయకులు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి ఈటెల రాజేందర్ జన్మ దిన వేడుకను ఘనంగా జరుపుకున్నారు. తమ అభిమాన నేత ఈటల రాజేందర్ పుట్టిన రోజు వేడుకను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓ పండుగలా జరుపుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీకె మహేష్, సీనియర్ నాయకులు మేకల మోహన్ యాదవ్, మడిపడిగ జగదీష్ గౌడ్, జీడి.సుదర్శన్ గౌడ్, ధనుంజయ్య, గణేష్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్ లు రాజేందర్ ను కలిసి పూలబొకే, శాలువతో ఘనంగా సన్మానించి హ్యాపీ బర్త్ డే అన్న అంటూ అలింగనం చేసుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలువు రు నాయకులు, ముదిరా జ్ కుల సోదరులు రాజేందర్ కు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా బర్త్ డే విషెస్ తెలిపారు.మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్ కే హెచ్ కాలనీలోని గణేష, సరస్వతి అమ్మవారు, పంచముఖి, ఆంజనేయ స్వామి, శివ, అష్టలక్ష్మీ సహిత దేవాలయాలలో రాజేందర్ పేరిట అభిషే కం, ప్రత్యేక పూజలు జరిపించారు. మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునిత చంద్ర శేఖర్ యాదవ్ ఆధ్వర్యం లో షఫీనగర్ కమ్యూనిటి హాల్, గాంధీనగర్, ఓల్డ్ సఫిల్ గూడలలో పెద్ద ఎత్తున పేదలకు అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివ, శ్రీను, జహంగీర్, నటరాజ్, ఆర్ కె హెచ్ కాలనీ అధ్యక్షుడు పోశెట్టి, దేవాలయ కార్య దర్శి శ్రీనివాస్, బీజేపీ నాయకులు కిరణ్, దివాకర్, మహేష్ యాద వ్, శివకుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




### ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను

## ఎప్పటి కప్పుడు పసికట్టి అరికట్టే విధంగా చర్యలు

### – తప్పుడు సమాచారాన్ని, ఫేక్ న్యూస్‌లను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలి
### – ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సమర్థవంతంగా అమలుచేయాలి
### – జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్




**వనపర్తి, మార్చి 20 (ప్రజా జ్యోతి):** ఎన్నికల్లో ప్రలోభాలను నిరోధించి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్ఫోర్స్ మెంట్ బృందాలు పకడ్బందీగా నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, వాణిజ్య పన్నులు, అబ్కారీ, ఆదాయ పన్నులు, ఇంటలిజెన్స్, బ్యాంకు శాఖల అధికారులతో ఎన్ఫోర్స్ మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల్లో ప్రలోభాలను అరికట్టేందుకు ఒక్కో శాఖ పరంగా చేయాల్సిన పనులు, వివిధ శాఖల మధ్య సమన్వయం పై దిశా నిర్దేశం చేశారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను ఎప్పటి కప్పుడు పసికట్టి అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రలోభాలకు పాల్పడే వారి పై కేసులు బుక్ చేసే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న నిఘా వివరాలపై శాఖల వారీగా కలెక్టర్ ఆరా తీశారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికారులు విధుల్లో అప్రమత్తంగా ఉ ండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా మద్యం, నగదు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా పటిష్ట నిఘా ఉంచాలని ఆదేశించారు. బెల్టు షాపులు, సారా దుకాణాలపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని చెక్‌పోస్టులో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీఎస్టీ తదితర అన్ని టీములు అప్రమత్తంగా ఉండి తనిఖీలు చేయాలని చెప్పారు. తప్పుడు సమాచారాన్ని, ఫేక్ న్యూస్ లను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. చెక్‌పోస్టుల్లో సీజ్ చేసిన వివరాలను ప్రతీరోజు పోర్టల్ అప్లోడ్ చేయాలని అదేశించారు. ఐటీ, వాణిజ్య పన్నులు, ట్రెజరీ సహా అన్ని విభాగాల అధికారులు ఎన్ఫోర్స్ మెంట్ ఏజెన్సీలతో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల్లో జరిగే లావాదేవీల పై గట్టి నిఘా పెట్టాలని అనుమానిత లావాదేవీలు, 10లక్షలకు మించిన లావాదేవీల పై నిఘా పెట్టాలని బ్యాంకర్లను సూచించారు. అనుమానాస్పద లావాదేవీల సమాచారాన్ని ఐటీ శాఖకు అందించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సమర్థవంతంగా అమలు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో పద్మావతి, డీటీవో, ఐటీ, పోస్టల్, అబ్కారీ, వాణిజ్య పన్నుల శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్యాంపునకు బయలుదేరిన బిఆర్ఎస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు

### – ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ ముందు జాగ్రత్త చర్యలు
### – సకుటుంబ సపరివార సమేతంగా ఎమ్మెల్సీ ఎన్నికల వరకు క్యాంపులోనే బీఆర్ఎస్ కౌన్సిలర్లు
### – కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్, సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బయలుదేరిన కౌన్సిలర్లు




**కొత్తూరు మార్చి 20 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన చైర్ పర్సన్,కౌన్సిలర్లు బుధవారం క్యాంపునకు బయలుదేరి వెళ్లారు.ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా బీఆర్ఎస్ కౌన్సిలర్లను క్యాంపునకు బయలుదేరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రలోభ రాజకీయాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది.ఎమ్మెల్సీ ఎన్నికను చాలెంజ్ గా తీసుకున్న బీఆర్ఎస్ పార్టీ నవీన్ రెడ్డిని స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎలాగైనా గెలిపించాలని పట్టుదలతో ఉంది.ఈ నేపథ్యంతో కౌన్సిలర్లు ప్రలోభాలకు గురికవద్దని వారిని క్యాంపునకు తీసుకెళ్లారు.బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వీరు బయలుదేరి వెళ్లారు.ఈనెల 28న వారు తిరిగివచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బయలుదేరిన వారిలో మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్స్ పీర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్,కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్,అనిత శ్రీనివాస్ గౌడ్,మాదారం నరసింహ గౌడ్, బ్యాగరీ యాదయ్య, నాయకులు వీరమోని శ్రీను ముదిరాజ్,గాలియని యాదయ్య తదితరులు బయలుదేరారు.

# చేవెళ్లలో కల్తీ పెట్రోల్ అమ్మకాలు

– పట్టించుకోని అధికారులు

– కల్తీ పెట్రోల్‌తో నష్టపోతున్నామన్న వినియోగదారులు






**చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ పక్కన శంకర్పల్లి రోడ్ లో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో కల్తీ పెట్రోల్ అమ్ముతున్నారని వినియోగదారులు వాపోయారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందన్నారు. బుధవారం చేవెళ్ల గ్రామానికి చెందిన వడ్ల శేఖర్ చారి తన స్కూటీ లో పెట్రోల్ అయిపోగ పెట్రోల్ కోసం వేరే బైక్ పై బంకుకు ఇండియన్ ఆయిల్ బంకు కు వెళ్లారు. వాటర్ బాటిల్ లో పెట్రోల్ పోయించుకోగా ఆ పెట్రోల్ కలర్ వెరైటీగా ఉండడంతో అతను అవాక్కయ్యాడు. వెంటనే ఇదేంటని బంకు నిర్వాహకుని ప్రశ్నించగా మొదటగా నీళ్లు నమిలిన నిర్వాకుడు వినియోగదారులపై బుకాయించసాగడు. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో ఇష్టం వస్తే రండి లేకపోతే వెళ్లిపోండి అని వాగ్వాదం చేశాడు. అక్కడ ఉన్న వాహనదారులు బంకు నిర్వాహకునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మీ వంద రూపాలు ఇదిగో తీసుకో అంటూ వాపస్ ఇవ్వడానికి యత్నించగా వినియోగదారు మాత్రం డబ్బులు తీసుకోకుండా వచ్చేశాడు. ఈ విషయాన్ని స్థానిక పాత్రికేయులకు తెలియజేశారు. మోసాలకు పాల్పడుతున్న పెట్రోల్ బంకు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

## బచ్ పన్ స్కూల్ పై అక్రమ
# షెడ్డు పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు



**శేరిలింగంపల్లి,మార్చ్20(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలోని కైలాస్ నగర్ లో అమీన్పూర్ వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న బచ్ పన్ స్కూల్ లో దాదాపు 2, 3 వందల మంది చిన్న పిల్లలు చదువుకుంటున్నారు. ఒక దిక్కు స్కూలు నడుస్తుండగానే స్కూలు భవనము పైన భారీ షెడ్డు నిర్మాణం చేస్తున్నారు. అభం శుభం తెలియని చిన్నచిన్న పిల్లలు ఆడుకుంటూ ఉంటారు. ఇట్టి భవనం పైన షెడ్డు వేస్తుంటే ఏమైనా ప్రమాదం జరుగుతే బాధ్యులు యజమాన్యం? జిహెచ్ఎంసి అధికారుల? ఇటువంటి అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే చూస్తూ ఉంటారే కానీ వాటిపై చర్యలు తీసుకోరని స్థానిక ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. పాఠశాల నడుస్తుండగానే పైన నిర్మాణం జరుగుతుంటే ప్రమాదవశత్తు జారీ కిందపడినచో ప్రమాదం జరగవచ్చని ఇక్కడ ప్రజలు ఉంటున్నారు. భవనం పైన వేసే షెడ్డు కు ఎలాంటి ఫిట్నెస్ ఉండదు గట్టిగా గాలి వాన వచ్చినచో వచ్చి కింద పడుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నేను ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ అధికారులు ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేరు. ఉన్నత అధికారులు పట్టించుకోని ఇట్టి షెడ్డు ను వెంటనే తొలగించవలసిందిగా బి ఆర్ ఎస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు ప్రజల కోసం రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

# డాక్టర్ మల్లు రవికి శాలువతో సన్మానం

**(ప్రజా జ్యోతి మార్చ్20/ తలకొండపల్లి)** నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవి నీ ఏఐసీసీ అధికారికంగా ప్రకటించిన సందర్భంగా తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జల మహేష్ బుధవారం మల్లు రవికి శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సాధికారత క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన సదస్సు





**చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం కేంద్రంలో మోడల్ స్కూల్లో విద్యార్థినిలకు సాధికారత క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ కిరణ్ డాక్టర్ వీర కుమారి న్యాయవాదులు మహేష్ గౌడ్ ముఖర్ షరీఫ్ లీగల్ హెడ్ కౌన్సిలర్ కుమార్ షీ టీమ్ ఇన్స్పెక్టర్ పద్మ కరాటే మాస్టర్ కృష్ణ పాల్గొని విద్యార్థినిలకు విలువైన సూచనలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులను పాఠశాల సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలు కరాటే విన్యాసాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టేనవతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, తీతీమరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించిన ముగ్గురిపై కేసు నమోదు







**యాచారం, మార్చి 20 (ప్రజాజ్యోతి):** ప్రయాణికులు బస్సులో ఎక్కి దిగాల్సిన చోట దిగిపోతే అభ్యంతరమేమి లేకపోగా ఓ బస్సులో ముగ్గురు ప్రయాణికులు ఎక్కి ఇందుకు భిన్నంగా ప్రవర్తించారు. బస్సులో ఎక్కిన ముగ్గురు ప్రయాణికులు డ్రైవర్, కండక్టర్, ప్రయాణికులు, పోలీసులతో గొడవపడి దురుసుగా ప్రవర్తించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం సిఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల మేరకు తానేదార్ పల్లికి చెందిన ఓ ముగ్గురు వ్యక్తులు పందుల సూరి, పందుల మురళి, పందుల రామలింగం ఈనెల 19న రాత్రి దాదాపు 10 గంటలకు నగరానికి వెళ్లేందుకు మాల్ బస్ స్టాప్ వద్ద దేవరకొండ బస్సు ఎక్కారు. అయితే బస్సు ఎక్కిన ఆ ముగ్గురు.. డ్రైవర్, కండక్టర్ తో గొడవపడి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించారు. ముగ్గురిని ఎలాగైనా పోలీసులకు అప్పగించాలని డ్రైవర్ నేరుగా యాచారం పోలీస్ స్టేషన్ ముందు బస్సు నిలిపి పోలీస్ స్టేషన్లోకి తీసుకెళ్లారు. ఆ ముగ్గురు వ్యక్తులు ఎందుకలా ప్రవర్తించారో తెలుసుకునే ప్రయత్నం పోలీసులు చేయగా పోలీసులతో గొడవపడి అసభ్య పదజాలంతో కానిస్టేబుల్ చొక్కా పట్టి లాగి విధులకు ఆటంకం కలగజేయడంతో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డికి
# ఆల్ ది బెస్ట్ చెప్పిన కొత్తూరు చైర్పర్సన్, కౌన్సిలర్స్

**కొత్తూరు మార్చి 20 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన చైర్పర్సన్ కౌన్సిలర్లు క్యాంపునకు బయలుదేరిన నేపథ్యంలో మహబూబ్నగర్ లో ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్కుంట నవీన్ రెడ్డికి ఆల్ ది బెస్ట్ చెప్పి కొత్తూరు చైర్పర్సన్,కౌన్సిలర్స్ కలిశారు. కలిసిన వారిలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,మాదారం నరసింహ గౌడ్,మాధవి గోపాల్ గౌడ్, అనిత శ్రీనివాస్ గౌడ్,బ్యాగరీ యాదయ్య, తదితరులు ఉన్నారు.



## మహిళా సమైక్య సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి

– కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్‌పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) :** మహిళా సమైక్య సభ్యుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహిళా సమైక్య సభ్యులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యల గురించి చర్చించారు. అందుకు సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సమస్యలను ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో సమైక్య లీడర్లు షేక్ బీబీ, సౌందర్య, నిర్మలమ్మ, లలిత కుమారి, దేవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి కళాకారులకు ఘన సన్మానం

– టీసీసీ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్



**హైదరాబాద్, మార్చి 20 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కూచిపూడి నృత్య కళాకారులు శాహిశ్రీ(కస్తూరిబా డిగ్రీ అండ్ పీజీ కాలేజ్), కందునూరి శ్రేయంసి(నారాయణ జూనియర్ కాలేజ్), కెవి.యశశ్విని(కేంద్రీయ విద్యాలయ), బుజ్జి పరిణిత(కాన్వెంట్ హై స్కూల్), పంగా హైమావతి(సర్దార్ పటేల్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్)లను తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శాలువా పూలమాల మెమొంటోతో సన్మానించారు. చిత్రంలో ప్రముఖ విద్యావేత్త జక్కుల విజ్ఞతతో పాటు కో-ఆర్డినేటర్లు ఆర్.వైష్ణవి, బి.వైష్ణవి యాదవ్, ఇ.మానస యాదవ్, ప్రణయ గౌడ్, సుచిత్ర, కుమారి ఏ.శశి గౌడ్, సంధ్య ఉన్నారు.

## ఘనంగా ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**కోడంగల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్** కోడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని అంతారం గ్రామం , ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు .విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు బోధించారు. పలువురు విద్యార్థులు వివిధ రకాల హెూదాలలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు డి ఈ ఓ గా శిరీష, ఉప డీఈవోగా దీక్షిత, ఎంఈఓ గా అశ్విని, ప్రధానోపాధ్యాయుడు గా మునెమ్మ వ్యవహారించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లోకేష్ , ఉపాధ్యాయులు నర్సింలు గుప్తా, ఆశమ్మ , యామిని, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంట పొలాలకు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**చిన్నకోదూర్,మార్చి20( ప్రజాజ్యోతి):** మండల పరిధి చౌడారం గ్రామంలో అకాల వర్షాలకు కురిసినటువంటి రాళ్లవానకు ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పెండ్యాల అనిత బాలయ్య మాట్లాడుతూ అకాల వర్షాలకు మామిడి తోటలు వరి పంటలు తోటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు



**పరిగి, మార్చి 20 : (ప్రజా జ్యోతి)** మన్నేగుడా గ్రామానికి చెందిన హరిజన సంజయ్ ను రెండు రోజుల క్రితం హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసు ను విచారించిన పరిగి సీఐ శ్రీనివాస్ గురువారం సాయంత్రం 6 గంటలకు పరిగి సీఐ ఆఫీస్ లో ప్రెస్ మీట్ నిర్వహించినారు. బొంపల్లి గ్రామానికి చెందిన అనిత తన మేనబావైన కళాపురం గోపాల్ తో వివాహేతర సంబంధం పెట్టుకొని ఆమె భర్త అయినా సంజయ్ వాళ్ళ వివాహేతర బంధానికి అడ్డు వస్తున్నాడు అని చెప్పి అతని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని గోపాల్, అనిత తో పాటు లాలు ప్రసాద్ అందరూ కలిసి ఒక పథకం ప్రకారం చంపాలి అనుకొని సమయం కోసం వేచి చూసారు. ఇదే క్రమంలో ఈ నెల 17 న సాయంత్రం సంజయ్ ను గోపాల్, లాలూ ప్రసాద్ ఇద్దరు కారులో ఎక్కించుకొని వికారాబాద్ తీసుకుని వెళ్లి అక్కడ మద్యం తాగించి మరల ఎంకేపల్లి గ్రామ శివారులో జిందాతిలిస్మత్ ఫామ్ ల్యాండ్ మెయిన్ గేట్ వద్ద మరల మద్యం తాగించి గోపాల్, లాలు ప్రసాద్ ఇద్దరు ముందు అనుకున్న విధంగా గోపాల్ రాయల్ స్టాగ్ ఫుల్ బాటిల్ సీసా తీసుకొని సంజయ్ తల వెనుక బలం గా కొట్టి మరల కట్టే తీసుకొని తల వెనుక కొట్ట గా సంజయ్ కు తీవ్ర రక్త గాయమై రక్తస్రావం కాగా అక్కడికక్కడే చనిపోయినాడు. వెంటనే వారు అక్కడి నుండి పారిపోయినారు. అట్టి విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా బుధవారం కళాపురం గోపాల్, లాలు ప్రసాద్, అనిత ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించి వారి నేర అంగీకారం తర్వాత వారిని జైలుకు పంపనైనది అని పరిగి సిఐ శ్రీనివాస్ తెలిపారు.

## పోలీసు సిబ్బంది సంక్షేమంలో కో-ఆపరేటివ్ సొసైటీ ముందుంటుంది

– జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి





**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 20 (ప్రజా జ్యోతి):** పోలీసు సిబ్బంది సంక్షేమంలో కో-ఆపరేటివ్ సొసైటీ ముందుంటుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి అన్నారు. బుధవారం కో ఆపరేటివ్ సొసైటీ వార్షిక సమావేశం జిల్లా ఎస్పీ లో పాల్గొనడం జరిగింది. కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా చేసిన వార్షిక కార్యక్రమాలు భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాల గురించి సొసైటీ సభ్యులకు అందాల్సిన బెనిఫిట్స్,వెల్ఫేర్ ల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమం కొరకు జిల్లాలో కో ఆపరేషన్ సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బంది ఎవరైనా మరణించిన, సిబ్బంది రిటైర్మెంట్ సమయం లో, పోలీస్ సిబ్బంది పిల్లల ఉన్నత చదువుల కొరకు ప్రతి సంవత్సరం మెరిట్ స్కాలర్ షిప్ లు కో-ఆపరేషన్ సొసైటీ తరుపున ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా తీసుకోవాల్సిన పనులను సొసైటీ బాడీ మెంబర్స్ అందరు కలసి సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమంలో వికారాబాద్ జిల్లా పోలీస్ తరుపున ఎల్లప్పుడు ముందు ఉంటాం అని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, ఏఆర్ డి ఎస్ పి వీరేష్ , డిఎస్ బి ఇన్స్పెక్టర్ రాజు, డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ వెంకటేశం ,జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తులు పశువుల పాకకు నిప్పు



**నంగునూరు (ప్రజా జ్యోతి)** తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కవ్వం మైపాల్ రెడ్డి బావి దగ్గర నిర్మించిన పశువుల పాకకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించారు సదరు రైతు కవ్వం మహిపాల్ రెడ్డి ఉదయం 6 గంటలకు బావి దగ్గర నుండి పశువుల పాలు పిండుకొని ఇంటికి రావడం జరిగింది ఇంటికి వచ్చిన తర్వాత ఒక గంట సమయం తర్వాత పశువుల పాక అంటుకుంటుందని పక్కన బావి రైతు చూసి సమాచారం ఇవ్వడంతో సదర్ రైతు బావి దగ్గర వెళ్లేసరికి పశులపాకలో ఎండు పశుగ్రాసం గడ్డి కట్టలు ఉండడంతో భారీగా మంటలు చెలరేగి పశువుల పాకం , పశుగ్రాసం, డ్రిప్పు పైపులు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది సదర్ రైతు మైపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సుమారుగా 50 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు కన్నీటి పర్యంతం కావడం కావటం జరిగింది. దయచేసి తమను ఆదుకోవాలని సదరు రైతు వేడుకోవడం జరిగింది.

## ఎల్లకొండలో శ్రీ పార్వతి పరమేశ్వర
# జాతర మహోత్సవం అంగరంగ వైభవంగం

– బహుజన్ సమాజ్ పార్టీ

– ఎల్లకొండ సెక్టర్ ప్రెసిడెంట్ ఇర్లపల్లి ప్రశాంత్





**నవాబుపేట్ మార్చి 20 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వర రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగిందని బహుజన్ సమాజ్ పార్టీ నవపేట్ ఎల్లకొండ సెక్టర్ ప్రెసిడెంట్ ఈర్లపల్లి ప్రశాంత్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సాంఘిక కార్యక్రమాలు అలాగే ఆటలు పాటలు ఇంకా ఎన్నెన్నో కార్యక్రమాలు జరగడం చాలా సంతోషకరం శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి కళ్యాణం అనంతరం రథోత్సవ కార్యక్రమం చాలా దిగ్విజయంగా జరగడం సంతోషకరమన్నారు. ఎల్లకొండ గ్రామ ప్రజలు ఆటపాటలు అలాగే భాజ భాజంత్రీలతో రథోత్సవం ఘనవిజయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వేలాది మంది భక్తులు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరం ఊరి ప్రజలందరూ హర హర మహాదేవ శంభో శంకర అంటూ రథోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆ శివుని ప్రార్థిస్తూ ఆయు–ష్షు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా కోరుకొని ఆ మహాశివుని రథోత్సవంలో పాల్గొన్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అలాగే మిత్రులు సంతోషంగా ఉందన్నారు.

# సిద్దిపేటలో " రజాకర్' చిత్ర యూనిట్ సందడి



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** రజాకర్ సినిమా యూనిట్ సిద్దిపేటలో బుధవారం సందడి చేసింది. ఈ సినిమా విజయోత్సవంలో భాగంగా సినిమా డైరెక్టర్ యాట సత్యనారాయణ, నటులు ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే , రాజు అర్జున్ , తేజ్, వేదిక, ఆదివారం సిద్దిపేట పట్టణం లోని శ్రీనివాస్ థియేటర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా మొదటిగా సిద్దిపేట పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని శ్రీనివాస థియేటర్ లో డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఇది మన చరిత్ర, మన పూర్వీకుల చరిత్ర దీనిని మీరందరు ఆదరించాలని కోరారు. అనంతరం చాకలి ఐలమ్మ పాత్రలో నటించిన నటి ఇంద్రజ మాట్లాడుతూ..ఇది మన చరిత్ర అని 200 రోజులు చిత్రాన్ని ఆదరించాలని అన్నారు. ఈ బృందంలో సిద్దిపేట మూవీ ఆర్టిస్ట్ అధ్యక్షులు కర్రోల్ల చిరంజీవి సినిమా నటీనటులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలి

– మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట మార్చ్20( ప్రజా జ్యోతి)** బీ అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కురిసిన గాలివాన మూలంగా నష్టపోయిన వెంకట్రావుపేట కు చెందిన బెజ్జనమైన కనకయ్య, జంగపల్లి నర్సింహులుకు చెందిన మొక్కజొన్న చెలును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట చేతికి వొచ్చే సమయంలో అకాల గాలివాన మూలంగా మొక్కజొన్న చేలు పడిపోవడంతో తీరని నష్టం జరిగిందన్నారు. మామిడి కాయలు రాలి పోవడం జరిగిందని, కూరగాయ పంటలు దెబ్బతిన్నాయన్నారు. పంట చేతికి వొచ్చే సమయంలో పంట నష్టం మూలంగా తీరని నష్టం వాటిల్లిందన్నారు. యాసంగి పంట చివరి దశకు వొస్తున్న సమయంలో కూడా రైతు బంధు డబ్బులు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు..మండల వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 10 వేల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశీలించిన వారిలో రైతు బంధు మాజీ అధ్యక్షుడు బండారి స్వామిగౌడ్ తదితరులు ఉన్నారు..

## రాష్ట్ర స్థాయిలో ఉత్తమ
# ఫోటోగ్రాఫర్‌గా జమ్మికుంట వాసి రాంబాబు ఎంపిక

- వన్యప్రాణులు, పక్షులు అద్భుతంగా చిత్రీకరణ
- మంత్ర ముగ్దులను చేసిన రాంబాబు ఫోటోలు






**జమ్మికుంట,మార్చి20( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో, "కెమెరా ఐస్" పేరిట హైదరాబాద్ కేబిఆర్ పార్కులో బుధవారం రోజున నిర్వహించిన కార్యక్రమంలో జమ్మికుంట పట్టణానికి చెందిన ఫోటో గ్రాఫర్ విజయగిరి రాంబాబు ద్వితీయ బహుమతి అందుకున్నారు. అటవీ సంపద, వన్యప్రాణులు, పక్షులను తన కెమెరాలో అద్భుతంగా నిక్షిప్తం చేసినందుకుగాను ఈ అవార్డు ప్రధానం చేశారు... అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఎంసీపర్గెన్, కన్జర్వేటర్ ఎం శివాని డోగ్రా తదితరులు ఈ అవార్డు అందజేశారు.గతంలో కూడా రాంబాబు ఫోటోగ్రఫీలో ఎన్నో అవార్డ్ లు పొందారు. ఈ సందర్భంగా పలువురు ఫోటోగ్రాఫర్ రాంబాబును అభినందించారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికలకు ముగిసిన నామినేషన్లు



**మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 20 ( ప్రజా జ్యోతి) :** మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలకు బుధవారం వరకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసిందని ఎన్నికల అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటస్వామి, పసునూరి శ్రీనివాస్, నల్ల రాజేందర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 28 న నిర్వహించే బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికల కోసం గడిచిన మూడు రోజుల్లో మొత్తం 19 నామినేషన్లు దాఖలు అయ్యాయని అన్నారు. ఈ నెల 22 వ తేదీన జరిగే నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు ప్రకటిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు.